


రంజాన్ వేళలు
ఇఫ్తార్
సా. 6:21 (ఆదివారం)
సెహరీ
ఉ. 5:02 (సోమవారం)


## ఈ ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తాం

ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి

ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య 2




18వ వసంతంలోకి...
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 9 మార్చి 2025 | పేజీలు 8


మహిళల భద్రత, గౌరవం, ఆర్థిక పరిపుష్టికి...

# కట్టుబడి ఉన్నాం

### కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక జడ్పీ కన్వెన్షన్ హాల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్, సృష్టికి కారణభూతులైన నారీమణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో డాక్టర్లు, యాక్టర్లు టీచర్లు, లాయర్లు, పోలీసులు గా ఎందరో మహిళలు సమాజానికి సేవలందిస్తున్నారన్నారు. మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దీనిలో భాగంగానే 2025- 26 బడ్జెట్లో 4,392 కోట్ల రూపాయలు మహిళా సంక్షేమానికి కేటాయింపులు చేయడం జరిగిందన్నారు. పురుషులతో పాటు మహిళకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుదని, డ్వాక్రా గ్రూపుల సృష్టికర్త నారా చంద్రబాబు నాయుడు అని మంత్రి గుర్తు చేశారు. అన్నింట మహిళలదే పైచేయని, సృష్టికి మూలం మహిళని మగ, ఆడ బిడ్డైనా 9 నెలలు మోసి జన్మనిస్తుందని అన్నారు. మహిళల్లో ఓర్పు సహనం ఎక్కువ అని, అందుకే ఈ ప్రపంచం ప్రశాంతంగా ఉందన్నారు. కుటుంబంలో మహిళ ఇంటి పెద్ద పాత్ర పోషిస్తుందని, భర్త లేకపోతే ఆ కుటుంబం జీవనం సాగిస్తుం దేమో కానీ భార్య లేకపోతె ఆ కుటుంబం చిన్నాభిన్నమవుతుందన్నారు. తనకు ఇద్దరూ కవల ఆడపిల్లలని, వారి వల్లే తనకు రాజయోగం వచ్చిందని శాసనసభ్యునిగా, మంత్రిగా ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. మహిళల్లో చదువుతో పాటు ప్రశ్నించే తత్వం ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను చదివించండి అని విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే తత్వం ఉన్న మహిళలకు సమా జంలో గౌరవం ఉంటుందన్నారు. స్త్రీ లేకపోతే జీవం లేదని, గమనం లేదని, అసలు సృష్టే లేదని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మిగతా 2లో

ఐటీ రంగంలో..

## నేడు స్త్రీలే ఎక్కువ

ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, మార్చి 8, మేజర్ న్యూస్ :** శనివారం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకుడు గూడవల్లి నర్సయ్య మిగతా 2లో...



జిల్లా సమగ్రాభివృద్ధికి...

## నారీ శక్తి కీలకం

- పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర చాలా ముఖ్యం
- ఇంటింటా మహిళామణులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 7లో

## మాతృమూర్తులు గౌరవింపబడిన చోటే అభివృద్ధి



పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో మాతృమూర్తులకు ఘన సన్మానాలు

వివరాలు 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## ఈ ఏడాదిలో లక్షమంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తాం

**నందిగామ, మార్చి 8, మేజర్ న్యూస్:** ఆడబిడ్డలు అభివృద్ధిలో భాగస్వామ్యం కాకపోతే చులకనగా చూసే అవకాశం ఉంటుందని.. ఆర్థికంగా సమాజం లో పైకి వచ్చేందుకు, ఆడబిడ్డల గౌరవం పెంచేందుకు డ్వాక్రా సంఘాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకొచ్చినట్లు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. నందిగామ పట్టణం బాబు జగజీవన్ రావ్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలు, అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలతో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, మహిళలు తమ ఊర్లోనే కూర్చుని డబ్బులు సంపాదించే విధానానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. డ్వాక్రా సంఘాలు, మెప్మా సంఘాల వారికి మెరుగైన జీవన ప్రమాణాలు ఇచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని తెలిపారు. ఆడ బిడ్డల కష్టం తీర్చేందుకు దీపం పథకం తీసుకొచ్చామన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తామని చెప్పారు. ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా మహిళలు ఎదగాలన్నారు. ఆడ బిడ్డలుసంపాదించేందుకు ద్వాక్రా ప్లాట్ ఫామ్ సృష్టించారని, మహిళల గౌరవాన్ని పెంచుతామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలకు ఈగల్ వ్యవస్థ తీసుకువచ్చారని, ఆడబిడ్డలపై వేధింపుల కట్టడికి శక్తి యాప్ తీసుకవచ్చామని శక్తి యాప్ లో మెసేజ్ పెడితే 8 నిమిషాల్లో వెదుక్కుంటూ వస్తారని తెలిపారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి అనంతరం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృమూర్తులు గౌరవింపబడిన చోటే అభివృద్ధి



**పామర్రు మార్చి 8 మేజర్ న్యూస్:** ఎక్కడ మహిళలు గౌరవింపబడతారో అక్కడే దేవతలు పూజింపబడతారని, ఏ ప్రభుత్వం అయినా మహిళలకు తగిన గౌరవం ఇచ్చి గుర్తించినపుడు ఆ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కుమార్ రాజా ఆధ్వర్యంలో పామర్రు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లల్ని కూడా ఉన్నత చదువులు చదివే వరకు చదివించి వారి భవిష్యత్తుకు పునాదులు వేయాలని, ఆడపిల్లలు విద్యతోనే ధైర్యవంతులుగా తయారవుతారని అన్నారు. నేటి ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని, భవిష్యత్తులో మహిళలే సమాజానికి దిక్సూచిగా మారతారని పేర్కొన్నారు. మహిళామ తల్లులను సన్మానించుకునే అవకాశం కలిగినందుకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తమ కూటమి ప్రభుత్వం మహిళల రక్షణ, వారి ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అందుకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా పలుచట్టాలను రూపొందించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలువురు తెలుగు మహిళలు, జనసేన పార్టీకి చెందిన వీర మహిళలను ఎమ్మెల్యే కుమార్ రాజా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ అభివృద్ధి- సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పామర్రు, తోట్లవల్లూరు, మొవ్వ మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, వీరపనేని శివరాం, లింగమనేని రామలింగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, చాట్ల రమేష్, దాలిపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత, గౌరవం, ఆర్థిక పరిపుష్టికి కట్టుబడి ఉన్నాం



(మొదటిపేజీ తరువాయి)

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమేనని, తల్లితండ్రులు తమ పిల్లలకు స్త్రీ పురుష భేదం లేకుండా అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. వీరనారీమణుల విజయ గాదలను పిల్లలకు బోధించి వారిలో ఆత్మస్థైర్యం నింపాలన్నారు. సమాజంలో మహిళలు పురుషులతో పాటు పోటీపడి రాష్ట్రానికి, జిల్లాకి గుర్తింపు తీసుకురావాలన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న చిన్న పరిశ్రమలను స్థాపించుకొని వృద్ధిలోకి వచ్చి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు మహిళా ఉద్యోగులు బాధ్యతలు నిర్వహిస్తున్నారని, ఉద్యోగ విధులతో పాటు కుటుంబపరమైన విధులు కూడా నిర్వహించడం మహిళలకే సాధ్యం అన్నారు. గొప్ప సంఘసంస్కర్త, ప్రజ్వల ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు సునీత కృష్ణన్ తన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని సెక్స్ ట్రాఫికింగ్ నుండి 30 వేల మంది మహిళలను రక్షించిన ఘనత ఆమెది అని గుర్తు చేశారు. గతంలో క్రీడారంగంలోని ఒలంపిక్స్ లో పురుషులు పాల్గొనేవారని నేడు సమాజంలో అనేక మార్పులు రావడంతో, అప్పటివరకు పురుషులు సాధించినవి 13 మెడల్స్ మాత్రమేనని, 1920 – 25 సంవత్సరాలలో మహిళలకు 8 ఒలంపిక్స్ అవార్డులు తక్కువ సమయంలో రాణించడాన్ని గుర్తు చేశారు. కుటుంబ వ్యవస్థ లోను మార్పు రావాలని సమాజంలో ఆడ మగ సమానమేనని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రతి మహిళ డిఫెన్స్ వ్ నుండి ఎఫెన్సివ్‌గా మారాలని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో వ్యాస రూప ప్రశ్నల్లో తాను మహిళా సాధికారత అంశంలో తన భావాలను విపులంగా వ్రాశానన్నారు. సమా జంలో మహిళలకు రక్షణ కల్పించడం, నేరాలు తగ్గించడం తన ప్రథమ ప్రాధాన్యత అని, దీనిలో భాగంగానే జిల్లాలో 20 శక్తి టీములను మహిళలకు రక్షణగా ఏర్పాటు చేశామన్నారు. ఆపదలో ఉన్న బాలికల రక్షణకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సఖి వన్ స్టాప్ సెంటర్ హెల్ప్ లైన్ 181 ద్వారా వారికి భద్రత కల్పిస్తున్నామని ఎస్పీ గంగాధర్ రావు అన్నారు. వేడుకల కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 256 స్వయం సహాయక సంఘాలకు 28 కోట్ల 53 లక్షలు,శ్రీనిధి ద్వారా 3,863 స్వయం సహాయక సంఘాలకు 120 కోట్ల 20 లక్షలు,మెప్మా ద్వారా రాష్ట్రంలోని 43,660 మంది మహిళా లబ్ధిదారులకు బ్యాంకు రుణాల మంజూరు 686.58 కోట్ల రూపాయలు, జిల్లాలోని 4,633 మంది బీసీ, కాపు, ఈబీసీ మహిళలకు టైలరింగ్ లో శిక్షణ నిమిత్తం, బేసిక్ టైలరింగ్ ట్రైనింగ్ పథకం 11 కోట్ల 58 లక్షల 25 వేలు రుణాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ, మెప్మా, వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్, పోలీస్ శాఖలు స్టాల్స్ యేర్పాటు చేశారు. వేడుకల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్డిఏ పిడి వై. హరిహరనాథ్, మెప్మా పీడీ ఏ సాయిబాబా, ఆర్డీవో కే స్వాతి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ వెంకట్రావు, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ షర్మిష్ఠ, ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**నందిగామ, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సూచనలు మేరకు నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మహిళలకు నాడు జగన్మోహన్ రెడ్డి చేసిన కృషిని కొనియాడారు.గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మహిళా సాధికారత, ఆర్థిక సావలంబన కు అధిక ప్రాధాన్యత ని ఇచ్చారని పేర్కొన్నారు.కాని నేడు కూటమి ప్రభుత్వం మహిళాలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయక నిలువునా మోసం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.మహిళల కోసం, వైయస్ఆర్ చేయూత, ఆసరా, అమ్మవడి, కాపు నేస్తం, పదవలులో మహిళాలకు 50% రిజర్వేషన్లు కల్పించి మహిళలపై ఆయనకున్న చిత్తశుద్ధి చాటుకున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో షేక్ సహనాజ్ బేగం,ఓర్సు లక్ష్మి,శాఖమూరి కుమారి, వేమా రోజారమణి,మార్త రజని,అరిగేలా సుందరమ్మ, షేక్ కమురున్ని శబేగం, మెచర్ల విజయమ్మ, విజయలక్ష్మి,షేక్ ఫాతిమా,ఐలపోగు రమా, మార్కాపూడి యేసమ్మ, సూర వెంకట నర్సమ్మ, మాదుగుల నాగమ్మ, వెంకటరత్నం, జ్యోతి, ఇతర మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ఐటీ రంగంలో నేడు స్త్రీలే ఎక్కువ

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలో యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలసి యార్లగడ్డ వెంకట్రావు కేక్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి కూటమి మహిళ నేతలను, మహిళ కార్మికులను, వివిధ రంగాలలో ప్రతిభ చాటిన మహిళలను ఘనంగా సత్కరించారు. అనంతరం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గతంలో డాక్టర్, ఇంజనీర్లుగా మహిళలు చాలా తక్కువగా ఉండేవారిని నేడు ఐటీ రంగంలో పురుషులు కంటే స్త్రీలు ఎక్కువగా పనిచేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అందుకే సంక్షేమ పథకాలలోను మహిళలకు పెద్దపీట వేశామని చెప్పారు. రష్యా దేశంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం రోజున మహిళను గౌరవిస్తూ పురుషులే ఇంట్లో అన్ని పనులు చేస్తారని తెలిపారు. ఇందిరాగాంధీ భారతదేశానికి ప్రధానిమంత్రిగా చేసి చరిత్ర లో నిలిచిపోయారన్నారు. సీఎం చంద్రబాబుకు గతంలో రాజ్యాంగబద్ధంగా ఉన్న ప్రతిపక్ష హోదా తొలగించేందుకు జగన్ విశ్వప్రయత్నాలు చేసి విఫలమయ్యారని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విమర్శించారు. జగన్ కు ప్రజలు ఇచ్చిన తీర్పు ద్వారానే అసెంబ్లీ ప్రతిపక్ష హోదా కోల్పోయారు తప్ప ఎవరు తీసేయలేదని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా రాదని తెలిసి జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్,నారా లోకేష్ కూటమి ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో నలుగురు టీడీపీ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి వైసీపీలో చేర్చుకున్నట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జగన్ స్వయంగా తనకు చెప్పారని యార్లగడ్డ వెల్లడించారు. మిగిలిన ఎమ్మెల్యేలు లొంగకపోవడం వల్లే మిన్నకుండిపోయారని.. యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేయకపోవడంతో గ్రామాల్లో రహదారులు గుంతలమాయమయ్యాని చెప్పారు. పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి గుంతలమయమయిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చే కార్యక్రమం చేస్తున్నారని చెప్పారు. జగన్



చేయలేని పని పవన్ చేస్తుంటే అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలో 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా చేసినందుకు ప్రజల మన్ననలు పొందాలి తప్ప ఇలాంటి రాజకీయ విమర్శలు తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ప్రిన్సిపల్ ఉప్పులూరి స్వర్ణకుమారి, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి మండవ లక్ష్మి, గన్నవరం నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, కృష్ణాజిల్లా అంగన్వాడి డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు పొదిలి లలిత, గన్నవరం మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు చిక్కవరపు నాగమణి, కృష్ణాజిల్లా తెలుగు మహిళా అధికార ప్రతినిధి బొమ్మసాని అరుణకుమారి, గన్నవరం నియోజకవర్గ అంగన్వాడీ డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు కంభంపాటి లక్ష్మి, కృష్ణాజిల్లా అంగన్వాడి డ్వాక్రా విభాగం అధికార ప్రతినిధి బుస్సే సరితా దేవి, గన్నవరం నియోజకవర్గ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు మండల స్వర్ణకుమారి, ఉంగుటూరు మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి గుడ్డేటి సుమతి, తెలుగు మహిళలు దేవినేని సులోచన రాణి, దమయంతి, ఏ మల్లేశ్వరి, దాసరి రవళి, గుజ్జర్లపూడి అజిత, దాసరి శ్వేత, నూతి సుభాషిని, తుమ్మల నాగ శిరోమణి, లావణ్య, సాయి, బేతాళ ప్రమీల రాణి, బడుగు ఝాన్సీ, శాంతి, అన్ని జ్యోతిలక్ష్మి, రాధిక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# జీవో 8ని అభయాన్సులో పెడుతూ జీవో 13 ఇచ్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు



**ఎటువంటి ఆంక్షలు లేకుండా విజయవాడ ను ఫ్రీ జోన్ చేయాలి.**

**కృష్ణాజిల్లాలోని నాలుగు మండలాలు విజయవాడను అనుకోని ఉన్న మూడు మండలాల ఆటోలను విజయవాడలో కి ట్రాన్స్ఫర్ చేయాలి**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఒకవైపున ఫ్రీ జోన్ అంటూనే మరోవైపున ఆంక్షలు విధిస్తూ ఇచ్చిన జీవో 8 ని అభయాన్సులో పెడుతూ జీవో 13 ఇవ్వడాన్ని ఐఎఫ్టియు స్వాగతిస్తున్నది. ఈ విషయంలో కృషి చేసిన రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి, ముఖ్యంగా అసెంబ్లీ లో ప్రస్థావించి సమస్యను వెలుగులోకి తెచ్చిన సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమా మహేశ్వరరావుకి, తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ రావుకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. కొత్తగా ఆటోలు ఇవ్వడానికి మేము వ్యతిరేకం కాదు. అయితే నగరంపై ఆధారపడ్డ బయట మండలాల పాత ఆటోలకు అవకాశం లేకుండా చేస్తూ జీవో ఇవ్వడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. 2015లో జీవో నెంబర్ 20 ద్వారా 5 మండలాల ఆటోలకు నగర ప్రవేశానికి అవకాశం ఇచ్చారు. అదేవిధంగా జి కొండూరు, తోట్లవల్లూరు, పరిటాల తదితర మండలాల అడ్రస్లతో విజయవాడ నగరవాసులు నగరంలో నడుపుకుంటున్న ఆటోలకు పోలీసు వారు నెంబర్లు కూడా ఇచ్చారు.. కావున పై ఐదు మండలాల ఆటోలతోపాటు పై మూడు మండలాల అడ్రస్సులతో విజయవాడ వాసులు నడుపుకుంటున్న ఆటోలను విజయవాడలోకి మార్చుకునేందుకు అవకాశం ఇస్తూ, ఆపై అదనంగా మరిన్ని ఆటోలు కొనుగోలు చేసే విధంగా విజయవాడను ఆటోలకు ఫ్రీ జోన్ చేస్తూ జీవో విడుదల చేయాలని కోరుతున్నాం. జీవో నెంబర్ 8 స్పష్టంగా షోరూం కంపెనీలకు మాత్రమే అనుకూలంగా ఉన్నది. ఈ జీవో పట్ల రవాణా శాఖ మంత్రి, విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు ఆశ్చర్య వ్యక్తం చేశారంటే ఈ జీవో వెనక ట్రాన్స్పోర్ట్ అధికారుల అనుచిత వైఖరి దాగి ఉన్నదని అర్థమవుతున్నది. ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి పక్కదారి పట్టించి జీవో 8 ని ఇప్పించారని అర్థమవుతుంది. నిజానికి ప్రతి ఆటో డ్రైవర్ తన ఇంటి నుండి 60 కిలోమీటర్లు తిరిగేందుకు రవాణా చట్టం అనుమతి ఇస్తుండగా జీవోల పేరుతో విజయవాడలోకి రాకుండా ఆంక్షలు విదించడం అన్యాయం. కావున జీవో 8లోని లోపాలను సవరిస్తూ ఐదు మండలాలతో ఆటోలతో పాటు, విజయవాడ నగరవాసులు జీకొండూరు, తోట్లవల్లూరు, పరిటాల మండలాల అడ్రస్ లతో నడుపుకుంటున్న ఆటోలను కూడా నగరంలోకి మార్చుకునేందుకు అవకాశం కల్పిస్తూ జీవో విడుదల చేయించాలని రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావుగారిని, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావుని కోరుతున్నాం. ఇప్పటికైనా ఆర్టీఓ ఉన్నతాధికారులు ఆటో కార్మికుల ప్రయోజనాలను కాపాడుతూ పై పద్ధతులలో కొత్త జీవోను విడుదల చేయించేందుకు విజయవాడ ను పూర్తిగా ఫ్రీ జోన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ ప్రెస్ మీట్ లో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పోలారి, ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం నగర అధ్యక్షులు డి శ్రీనివాసరావు, కార్యదర్శి సిహెచ్ పెద్దిరాజు, జిల్లా అధ్యక్షులు ముని శంకర్, ఆటో కన్సల్టింగ్ ప్రతినిధులు పి. రాజా, పి. రాంబాబు, ఎస్ వెంకటేశ్వరరావు, ఇఫ్టూ నాయకులు శ్రీధర్ బాబు, రఫీ, ఆర్.శ్రీనివాసరావు, యాదగిరి, వలీ తదితరులు పాల్గొన్నారు.



## సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం : విక్కుర్తి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. స్థానిక విక్కుర్తి కార్యాలయంలో శనివారం ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దానశీలి, మానవతావాది, విక్కుర్తి వీర రాఘవయ్య సతీమణి వియ్యమ్మ ను ఈ సందర్భంగా విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు, రాంబాబులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వియ్యమ్మకు విక్కుర్తి సోదరులు స్వీట్లు తినిపించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తన మాతృమూర్తి వియ్యమ్మను సత్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉన్నదన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాలలో ముందంజలో నిలుస్తున్నారన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పురుషులతో పాటు స్త్రీలు అన్ని రంగాలలో ముందంజలో నిలపడానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమాలలో న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, బర్మా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చైతన్యవంతం అయినప్పుడే ఆర్థిక పురోభివృద్ధి



**పమిడిముక్కల మార్చి 8 మేజర్ న్యూస్ :** మహిళలు చైతన్యవంతం అయినప్పుడే అన్ని రంగాల్లో ముందు ఉండగలుగుతారని అంగన్ వాడి సూపర్ వైజర్ మన్నే ఝాన్సీ రాణి పేర్కొన్నారు. ఈ నెల 1వ తేదీ నుండి జరుగుతున్న మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా కృష్ణాపురం కొత్త హరిజనవాడలోని అంగన్వాడి కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులు అవ్వడం ద్వారా ఆర్థిక పురోభివృద్ధిని సాధించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా నిలదొక్కుకోవడం ద్వారా కుటుంబ ఆర్థిక పురోగతిని సాధించుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఎందుకు ప్రతి మహిళ విద్యావంతులు కావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్త పి. ఆనంద కుమారి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## గోపాల్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన వికాస్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ 18వ వార్డ్ మెంబర్ గాజుల జయ గోపాల్ మాతృమూర్తి గాజుల లంకేశ్వరమ్మ ఇటీవల మరణించగా విషయంతెలుసుకున్న నియోజకవర్గ మాజీశాసన సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు తనయుడు యువ నాయకుడు సింహాద్రి వికాస్ శనివారము జయ గోపాల్ నివాసానికి వెళ్లి లంకేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గోపిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అవనిగడ్డ బ్రాంచ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు గుడివాక శేషబాబు ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ సమావేశ మందిరంలో వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదిమంది మహిళా మణులను శాలువాలతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. తొలుత అవనిగడ్డ డి.ఎస్.పి విద్యా శ్రీ ని ఆమె కార్యాలయంలో కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శేషబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెడ్ల సొసైటీ కార్యదర్శి అన్నపరెడ్డి వీర కుమారి, డాక్టర్ వంగర శేషగిరిరావు, మత్తి శ్రీనివాసరావు, సింహాద్రి రామలింగేశ్వరరావు మండలి కేశవి, కొండవీటి కిషోర్, కోడూరు శ్రీనివాసరావు, టీవీ గిరి, జి హరిప్రసాద్, ఆది రామ్మోహన్, రాజనాల వీరబాబు భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వరల్డ్ ఓరల్ హెల్త్ డే క్యాంపెయిన్‌కు ముందు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పిన సెన్సోడైన్



**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రముఖ నోటి సంరక్షణ బ్రాండ్ సెన్సోడైన్, ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యంత ఎక్కువ దంత పరీక్ష పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డును నెలకొల్పింది. మహా కుంభ్ 2025లో రికార్డు నెలకొల్పగా, ఈ ప్రయత్నంలో 27 వేల మందికి పైగా వ్యక్తులు దంత పరీక్షలు చేయించుకున్నారు. ఇది చురుకైన నోటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి భారతీయులకు అవగాహన కల్పించడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. తన నిబద్ధతను మరింత ముందుకు తోడ్కొని వెళ్లేందుకు సెన్సోడైన్ కొత్తగా విడుదల చేసిన రూ. 20 ధరకు లభించే చిన్న టూత్‌పేస్ట్ ప్యాక్‌ను కూడా వితరణ చేసింది. వరల్డ్ ఓరల్ హెల్త్ డే క్యాంపెయిన్‌కు ముందు సెన్సోడైన్ నెలకొల్పిన ఈ రికార్డు ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ ప్రచారానికి నాంది పలికిందని హాలియన్ ఇండియా సబ్ కాంటినెంట్ ఓరల్ హెల్త్ కేటగిరీ లీడ్ కిష్లే సేథ్ పేర్కొన్నారు

## హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటర్




**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు, రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి, అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడింది. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దాని సంప్రదాయ దృఢత్వం, శక్తి, పనితీరును నిలుపుకుంటూ దూకుడు, అధునాతనమైన ఆల్-బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది

## గాయపడిన అశోక్‌కు పదివేల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు మార్చి 8 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలం పెదపారుపూడి గ్రామానికి చెందిన పాతకోటి అశోక్ ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా అతనికి ఆర్థిక సహాయాన్ని అందించారు. గాయపడిన అశోక్ కుటుంబ సభ్యులతో కలిసి పామర్రు లోని పార్టీ కార్యాలయానికి రాగా అతని పరిస్థితిని చూసి చలించిన ఎమ్మెల్యే కుమార్ రాజా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే వైద్య సహాయానికి సంబంధించి ప్రభుత్వం నుండి సహకారం అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## 10వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 10వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# మహిళలను ప్రోత్సహిద్దాం...

## ప్రోత్సాహం ఉంటే మహిళలకు ఆకాశమే హద్దు...

మహిళలకు అన్ని రంగాలలోనూ

సమాన అవకాశాలు కల్పిస్తాం

మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి

నాలుగవ శనివారం ప్రత్యేక గ్రీవెన్స్

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ




**విజయవాడ మేజర్ న్యూస్ :** మహిళలకు సరైన ప్రోత్సాహం అందిస్తే ఆకాశమే హద్దుగా దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తారని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో గాంధీనగర్ లోని ఎన్జీజీవో హోంలో శనివారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా మహిళా ఉద్యోగులు వివిధ క్రీడాంశాలలో పాలుపంచుకోవడం అభినందినీయమ న్నారు. కార్యాలయాలలో ఎన్నో ఒత్తిళ్ల మధ్య బాధ్యతలు నిర్వహించే మహిళలకు ఇటువంటి పోటీలు మానసికంగా కొత్త శక్తిని అందిస్తాయన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు అవుతుందన్నారు. లింగ వివక్ష రూపు మాపడం కోసం, గృహహింసను పూర్తిస్థాయిలో నిరోధించడం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి చట్టాన్ని జిల్లాలో కచ్చితంగా అమలు చేస్తామన్నారు. మహిళలు సమాజానికి స్తంభంగా రూపాంతరం చెందుతున్న నేపథ్యంలో కుటుంబం నుండి రాజకీయాల వరకు ప్రతి రంగంలో వారు తమ ప్రతిభను చాటుకోవడం ఇటీవల కాలంలో వచ్చిన అతిపెద్ద మార్పుగా సమాజం గుర్తించాలన్నారు. కల్పన చావ్లా, సావిత్రిబాయి పూలే, మదర్ తెరెసా వంటి మహిళలు ప్రేరణగా నిలిచారన్నారు. నేటి యుగంలో మహిళలు విజ్ఞానశాస్త్రం, సాంకేతికత, వ్యవసాయం వంటి రంగాల్లో కొత్త మార్పులను తీసుకువస్తున్నారన్నారు. ఆధునిక మహిళలు ఇకపై పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారన్నారు. స్త్రీ శక్తి అసాధారణమైనది. ఆమె ఎక్కడ పని చేసినా కూడా ఆ ప్రదేశం భోగ భాగ్యాలతో వర్ధిల్లుతుంది. ఆమె తన చుట్టూ ఉన్న ప్రపంచంలో మార్పు తెచ్చేందుకు ఎంతో కృషి చేస్తుంది. పిల్లల్ని పెంచడం, కుటుంబాన్ని నిర్మించడం, పెద్దవారి బాగోగులు చూసుకోవడం వంటి వాటిలో కీలక పాత్ర పోషిస్తుందని, పురుషులతో సమానంగా ఏ పనైనా చేయగలదని, ఇప్పుడు వృత్తిపరమైన రంగంలో కూడా మహిళలు ఉన్నత శిఖరాలను చేరుకుంటున్నారన్నారు. వారికి కావాల్సిందల్లా ప్రజల్లో గుర్తింపు మాత్రమేనని, వారి శక్తిని తక్కువ అంచనా వేయకుండా పురుషులు వారికి సహాయం చేయాల్సిన సమయం ఇదేనన్నారు. విశిష్ట అతిథి, ఎంపీ కేశినేని చిన్ని సతీమణి కేశినేని జానకి లక్ష్మి మాట్లాడుతూ మహిళల విజయాలను తలచుకొని నిర్వహించుకోవడానికి ఒక రోజు ప్రత్యేకంగా ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మన సామాజిక బాధ్యతను గుర్తుచేస్తుందని, ప్రతి మహిళ గౌరవాన్ని, సురక్షితమైన వాతావరణాన్ని పొందే సమాజాన్ని నిర్మించాలన్నారు. "స్త్రీ శక్తి వల్లే ప్రపంచ శక్తి" అనే సందేశం రాష్ట్ర మొత్తం నినదించే రోజులు వచ్చాయన్నారు. ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు సర్వే కమిషనర్, ఐపీఎస్ అధికారి ఎస్.కె షరీన్ బేగం మాట్లాడుతూ కోసం లింగ వివక్షత రూపుమాపడం కోసం మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని మహిళలు ఉన్నత స్థాయికి చేరాలన్నారు. ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షులు కె.వి. శివారెడ్డి మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యల అంశంలో ప్రభుత్వం వేగంగా స్పందించి వారి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో జిల్లాస్థాయిలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల రక్షణ అంశంలో ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పట్ల ఏపీ ఎన్జీజీవో అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులకు అవసరమైన ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రధానంగా వైద్య, ఆరోగ్య శాఖలో రాత్రి వేళలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముందు వరుసగా మూడు రోజులపాటు మహిళా ఉద్యోగులకు వివిధ అంశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. కార్యక్రమంలోఏఐఎస్ జి ఈ ఎఫ్ మహిళా కమిటీ కన్వీనర్ ఎం. రాజలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి. జానకి, రాష్ట్ర కార్యదర్శి బి. తులసి రత్నం, రాష్ట్ర మహిళా విభాగం నాయకులు లలితాంబ, శాంతిశ్రీ, శివలీల, విజయ శ్రీ, మల్లీశ్వరి, సురేఖ, సరస్వతి తదితరులతోపాటు క్యాపిటల్ సిటీ బ్రాంచ్ అమరావతి మహిళా నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



**కంచికచర్ల మార్చి 8 మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సృష్టికి మూలమైన స్త్రీమూర్తులందరికీ నందిగామ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు, పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా శక్తి అపార మైనదని సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే మహిళలు అద్భుతంగా రాణిస్తారని కొనియాడారు. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారతకు అన్ని విధాల అండగా నిలుస్తుందని తెలిపారు.రాష్ట్రంలో మహిళా సంక్షేమం, మహిళల భద్రత కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ సామాజిక, ఆర్థిక పురోగతి సాధించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం సహకారంతో తమ తమ రంగాల్లో మహిళలు మరిన్ని విజయాలను సాధిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

## మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలతకు సత్కారం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం హ్యూమానిటీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్‌ల అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సంస్థ అధ్యక్షురాలు నూర్జహాన్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలతను ఘనంగా సన్మానించారు.వివిధ రంగాలలో కృషిచేసి తమదైన ముద్ర వేసుకున్న 18 మంది మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్వజన ఆస్పత్రి మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఆశాలత మాట్లాడుతూ స్త్రీలు అనాదికాలం నుండి నేటి తరం వరకు వివిధ రంగాలలో ఎంతో నైపుణ్యం తో దేశాన్ని ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు నడపటం లో తమదైన స్థానాన్ని ఏర్పర్చు కున్నారని కొనియాడారు. పురుషుల ప్రోద్భలం, సహకారం లేనిదే స్త్రీ ఏది సాధించలేదని అన్నారు. నేటి మహిళలు మదర్ థెరిస్సా, ద్రౌపది ముర్ము లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో హ్యూమానిటీ ఫౌండేషన్ సభ్యులు అజ్మతున్నీసా, నాగూర్ హుస్సేన్, ఖాజా బిలాల్, రియాజ్ హుస్సేన్, పలువురు మహిళలు,రోటరీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పి. వి. ఫణి కుమార్,టీడీపీ నాయకులు పద్మజ, వసంత కుమారి, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కానిస్టేబులను సత్కరిస్తున్న ఆత్కూరు పోలీసులు



**గన్నవరం (ఉంగుటూరు), మార్చి 8, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆత్కూరు పోలీస్ స్టేషన్‌లో పనిచేసే మహిళా సిబ్బంది సేవలు కొనియాడుతూ, ఎస్సై చావా సురేష్, సిబ్బంది వారిని దుశ్శాలువా, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ అటు ఇంటి బాధ్యతలు, ఇటు ఉద్యోగ బాధ్యతలు సమన్వయంతో సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పోలీస్ స్టేషన్ కు వచ్చే మహిళలు, వృద్ధుల సమస్యలు ఎంతో ఓపికతో వింటూ వారికి ఫిర్యాదు రాయడంలో సహాయం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి మహిళా సిబ్బంది చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయం అన్నారు. ఏఎస్ఐ రామారావు మాట్లాడుతూ నిత్యం పోలీస్ స్టేషన్ కు అందుబాటులో ఉంటూ, ఎప్పుడు ఏ డ్యూటీ చెప్పినా బందోబస్తు గాని, ముద్దాయిల ఎస్కార్ట్ గాని, ఏ డ్యూటీ అయినా వెంటనే విధులకు హాజరవుతూ ఎటువంటి రిమార్క్ లేకుండా చెప్పిన పని చెప్పినట్టుగా చేసుకొచ్చే మహిళా సిబ్బంది ఈ స్టేషన్లో ఉండడం మిగతా పురుష సిబ్బందికి కూడా ఆదర్శం అన్నారు. తమ సేవలు గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా తమను గౌరవించిన ఆత్కూరు పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్ కి, సిబ్బందికి సత్కారం అందుకున్న మహిళా సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.



## నూతన వస్త్రాలతో నేతలు పారిశుద్ధ్య కార్మికులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్య పరిరక్షణకు కీలకమైన పారిశుధ్య సేవలు అందిస్తున్న మహిళా పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల టీడీపీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో మహిళా పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకట్రామ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మహిళా కార్మికుల సేవలు మరువలేనివని, వారి సేవలను ప్రతి ఒక్కరు గుర్తించి వారికి అండగా ఉండాలని కోరారు. సర్పంచ్ గౌరుముచ్చు ఉమా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, గుడివాక శివరావు, యాసం లంకమ్మ, కూటమి నాయకులు లింగం బాబూరావు, లుక్కా శ్రీనివాసరావు, బచ్చు శ్రీహరి, విశ్వనాధుని మురళీ మోహన్, పుల్లగూర రాజేంద్ర, పసుపులేటి లాల్, భోగిరెడ్డి బుజ్జిబాబు, వార్డ్ సభ్యుడు అడపా వెంకటేశ్వరరావు, పృథ్వి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మహిళలే మహారాణులని, మహిళలను గౌరవించడం మనందరి కనీస ధర్మం అని, ఎక్కడ స్త్రీలు గౌరవించి, పూజించబడతారో, అక్కడ దేశం సుభిక్షంగా ఉంటుందని, బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి ఎస్ కిరణ్ పాల్ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బెరకా మినిస్ట్రీస్ ఫౌండేషన్ అధినేత, డాక్టర్ బి.ఎస్ కిరణ్ పాల్ ఆధ్వర్యంలో నగరంలోని, రైతు బజార్లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళా ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవంతో సాగాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా180 మంది మహిళలకు కిరణ్ పాల్ నూతన వస్త్రాలు, పండ్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కృష్ణాజిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గొర్రిపాటి గోపీచంద్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కిరణ్ పాల్ మాట్లాడుతూ సృష్టికి మూలమైన, స్త్రీమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. రైతు బజార్ ద్వారా ఉదయం నుండి రాత్రి వరకు కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న మహిళలు అన్ని రంగాల్లో కన్నా వ్యవసాయం ద్వారా వారు పండించిన పంటని వినియోగదారుడుకి అమ్మి, వాటి ద్వారా జీవనం సాగిస్తూ తల్లిగా,గృహిణిగా, అందించే సేవలు,అమూల్యమైనవి, మరపురానివని వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్, లంకె బలి చక్రవర్తి, తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ పివి ఫణి కుమార్, వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు, బెరాకా మినిస్ట్రీస్ సంస్థ సంఘ నాయకులు, డానియల్, శ్యామ్, రైతులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తులను ఆక్రమించడానికి కుట్ర




విజయవాడ మేజర్ న్యూస్ : వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కు 5 కోట్ల మంది ముస్లింలు ఈమెయిల్స్, ముస్లిం పర్సనల్ లా బోర్డు, అన్ని ప్రముఖ కేంద్ర, రాష్ట్ర ముస్లిం సంస్థలు, ప్రముఖుల జేపీసీలో ప్రాతినిధ్యం, బిల్లులోని ప్రతి ఒక నిబంధన పై సహేతుకమైన చర్చ, రాతపూర్వక పత్రాలు సమర్పించి నప్పటికీ, ప్రభుత్వ వైఖరిలో మార్పు రావడానికి బదులు బిల్లు మరింత కఠినంగా, వివాదా స్పదంగా మార్చబడిందని ముస్లిం పర్సనల్ లా బోర్డు సెక్రటరీ మౌలానా ముహమ్మద్ ఫజులుర్రహీం ముజాహిద్ ముజద్దిది అన్నారు. సోమవారం ధర్నా చౌక్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ప్రజాస్వామ్య దేశాలలో, ఏదైనా ఒక చట్టం లేదా బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టే ముందు బిల్లుకు సంబంధించిన అసలైన స్టాక్ హోల్డర్స్ (అంటే ప్రతిపాదిత చట్టం లేదా బిల్ సంబంధీకులు) తో సంప్రదింపులు జరుపుతారు. కానీ, ఈ ప్రభుత్వ వైఖరి మొదటి నుండే నియంతృత్వం పై ఆధారపడి ఉంది. మూడు వ్యవసాయ చట్టాలు పార్లమెంటులో ఆమోదించబడ్డాయన్నారు., కానీ రైతులతో ఏ చర్చా జరపలేదు. అయితే, రైతుల నిర్వాహక నిరసన చివరికి ప్రభుత్వాన్ని వెనక్కి తగ్గేలా చేసిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, అన్ని ముస్లిం మతపరమైన, జాతీయ సంస్థలు, దేశంలోని నీతిమంతులు (న్యాయ ప్రేమికులు), మరొక్కసారి సెక్యులర్ రాజకీయ పార్టీలు, ఎన్.డి.ఎ మిత్రపక్షాలను, దేశ మనస్సాక్షిని మేల్కొల్పడానికి దేశ పార్లమెంట్ వివిధ ముఖ్య ప్రదేశాల్లో మహా ధర్నాలు. నిర్వహించనున్నారు. ఈ ధర్నా కూడా ఈ తరుణంలోని ఒక భాగం. మంచు ఏమైనా కరగవచ్చు. ఈ పరిస్థితుల్లో, ఎన్. డి. ఎ మిత్రపక్ష పార్టీల మనస్సాక్షి మేల్కొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఏపీ ప్రతినిధి మౌలానా నసీర్ అహ్మద్ ఉమ్రి, మూలానా ముఫ్తి యూసుఫ్, మౌలానా హుస్సేన్ అహ్మద్ మస్కరి, మౌలానా మఖ్బుల్ నద్వి, కరీముద్దీన్ జనరల్ సెక్రటరీ జేబహెచ్, అక్బర్ బాష ముహమ్మద్ జాహెద్ సెక్రటరీ, పిచ్చుక శ్రీనివాస్ అడ్వకేట్ హైకోర్టు, సిపిఎం సిహెచ్ బాబురావు, మాజీ మంత్రి శోభనాద్రీశ్వర రావు, ఫాదర్ ప్రసాద్, ఎక్స్ ఎమ్మెల్సీ జెల్లీ విల్సన్, అబ్దుల్ సుభాన్ డబ్ల్యూపీఐ, అమీర్ ఫహేద్ ఎస్ఐఓ అక్బర్ బాషా సెక్రటరీ మహమ్మద్ సెక్రటరీ సెక్రటరీ హబీబుల్లా లోక్మాన్ కో కన్వీనర్ సెక్రటరీ జనరల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఇప్పిస్తామని చెప్పి మోసం చేశారు

## కలికిరి జనసేన అధ్యక్షుడు అస్లామ్



విజయవాడ మేజర్ న్యూస్ : కాంట్రాక్టు ఇప్పిస్తామని చెప్పి తన దగ్గర డబ్బులు తీసుకుని జనసేన పార్టీ నాయకులు మోసం చేశారని అన్నమయ్య జిల్లా, కలికిరి మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు చెలిమి అస్లామ్ ఆరోపించారు. శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలికిరికి చెందిన జనసేన పార్టీ నాయకులు దారం హరి, అనిత అనువారు గత సంవత్సరం అక్టోబర్ నెలలో అదాని కంపెనీకి చెందిన స్మార్ట్ మీటర్ల కాంట్రాక్టు ఉన్నది అని చెప్పి హైదరాబాదులోని టి. సందీప్ వద్దకు తీసుకువెళ్లి పరిచయం చేశారని తెలిపారు. ఈ క్రమంలో అపర్ణ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఓనర్ తనకు పీలేరు, మదనపల్లి నియోజకవర్గాలు కాంట్రాక్ట్ ఇస్తానన్నారని తెలిపారు. తనకు కాంట్రాక్ట్ ఇప్పిచ్చిన సందర్భముగా దారం హరికి రూ. 1,50,000, టి.సందీప్ కి రూ. 5 లక్షలు ఇచ్చినట్లు వివరించారు.

తరువాత ముందుగా ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఇవ్వకుండా కేవలం కలిగిరి లో మాత్రమే 1600 స్మార్ట్ మీటర్లు కాంట్రాక్ట్ ఇచ్చారని తెలిపారు. ఈ స్మార్ట్ మీటర్లు బిగించినందుకు తనకు రూ. 3,50,000 ఖర్చు అయిందని తెలిపారు. తనకు చెప్పిన విధంగా కాంట్రాక్ట్ ఇవ్వలేదు కాబట్టి వారికి ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని అడగగా తనను చాలా ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ సమస్య పై దృష్టి సారించి వారికి ఇచ్చిన రూ. 6,50,000 డబ్బులు, స్మార్ట్ మీటర్లకు ఖర్చుపెట్టిన రూ. 3,50,000 ఇప్పించాలని కోరారు. తనలాగే జనసేనా పార్టీ కి చెందిన అనేక మంది మోసపోయారని, అధినేత దృష్టి సారించి పార్టీకి నష్టం వాటిల్లకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.



## రమణయ్య నాయుడు జీవిత విశేషాల కరపత్రాన్ని ఆవిష్కరించిన బండి

మచిలీపట్నం మేజర్ న్యూస్ : రావు బహదూర్ కొల్లిపర వెంకట రమణయ్య నాయుడు 135వ జయంతి పురస్కరించుకొని రమణయ్య నాయుడు జీవిత విశేషాల కరపత్రాన్ని రమణయ్య నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ రేవతి సెంటర్ కూడలిలో ఉన్న రమణయ్య నాయుడు విగ్రహ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు బందరు చరిత్రలో తనకంటూ స్థానాన్ని ఏర్పరచుకున్న మహనీయుడు రమణయ్య నాయుడు 135 వ జయంతిని వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారని పార్టీలకు కుల మతాలకు అతీతంగా అందరూ పాల్గొని ఆ మహనీయుడుకి నివాళు లర్పించాలని,రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో రమణయ్య నాయుడు, కుటుంబ సభ్యులు కొల్లిపర రమణమూర్తి, కొల్లిపర రవి, బుగ్గ శ్రీనివాస్,అడపా రాంజీరావు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు బొర్రా సుధాకర్, గడ్డంరాజు, మంచాల రాంబాబు, సంకులనాని తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌జిల్లా వైసీపీ అధికార ప్రతినిధిగా పులిపాటి దుర్గారెడ్డి

### వైసీపీ బలోపేతానికి మరింత కష్టపడి పని చేస్తా : దుర్గారెడ్డి



విజయవాడ మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి గా మరోసారి అవకాశం కల్పించినందుకు వైసీపీ అధినేత జగన్, జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్‌కి పులిపాటి దుర్గారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో అవకాశం ఇచ్చినందుకు మరింత కష్టపడి పని చేస్తానని చెప్పారు.. వైసీపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను నమ్మించి మోసం చేసింద న్నారు. వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గా తనకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పులిపాటి దుర్గారెడ్డి గుణదల లోని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అన్యాయం జరిగితే ఊరుకోను అని పదే పదే చెప్పే పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదన్నారు. సుగాలి ప్రీతికి అన్యాయం జరిగితే ఏమి ఐపోయారు అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ నిజంగా కార్పొరేటర్‌కి ఎక్కువ ఎంఎల్ఏకి తక్కువ అన్నారు. చంద్రబాబుకి ఊడిగం చేయటానికి పవన్ కళ్యాణ్‌తో సహా ఆ పార్టీ నేతలు తహతహలాడుతున్నారు అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులో ఇచ్చిన హామీలుకు బడ్జెట్ లేదన్నారు. ఉచిత బస్, ఉచిత గ్యాస్, కళ్యాణ లక్ష్మి,.లాంటి పథకాలు ఊసే లేదన్నారు. వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు అండ్ కోకి పేటెంట్ హక్కు ఉందన్నారు. రాష్ట్ర ప్రజలు అందరూ కూటమి ప్రభుత్వం ఎప్పుడు పోతుంద అని ఎదురు చూస్తున్నారు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గోర్ల గోవింద్, మోటేపల్లి అజయ్, జోగ రమణ, దుర్గారావు, బొట్టు రాజు,ముల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



కంచికచర్ల మార్చి 8 మేజర్ న్యూస్ : గొట్టుముక్కల గ్రామ పంచాయతీ కార్యాలయం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి ఆశ వర్కర్లు పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని శాలువాతో సత్కరించి చిరు కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుళ్లి మల్లీ రాజకుమార్,ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, కార్యదర్శి సిహెచ్ వనిత,గోగినేని శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే మేనేజర్‌ని కలిసిన విశ్వహిందూ పరిషత్ నాయకులు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం రైల్వే మేనేజర్ నరేంద్ర పటేల్ ని, విశ్వహిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ సూచన మేరకు కలసి మచిలీపట్నం నుంచి తిరుపతి వెళ్ళే రైలు, గత కొంతకాలంగా నిలుపుదల చేశారు. మచిలీపట్నం నుంచి తిరుపతికి అలాగే అరుణాచలం వరకు నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు పల్నాటి వెంకటస్వామి నాయుడు, వెలగంటి శివాజీ అరజా ఏడుకొండలు, కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.వారు చాలా సానుకూలంగా స్పందించినారని తెలిపారు.

## మహిళా మూర్తులకు సత్కారాలు



గన్నవరం, మార్చి 8, మేజర్ న్యూస్ : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళా మూర్తులకు ప్రశంసా సత్కారాలు చేసింది. సత్కారాలు పొందినవారిలో ఎంపీడీఓ స్వర్ణలత, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, రెడ్ క్రాస్ అధ్యక్షురాలు చిన్ని మాధవి, సంఘ సేవకురాలు ముక్కామల రజిత బదరీ విశాలాక్షి, లెప్రసీ సొసైటీ స్టేట్ కో ఆర్డినేటర్ మామిడి రాధిక, ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్ సులోచన, సూపరింటెండెంట్ డాక్టర్ సారమ్మ, వైద్యులు రాణి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. ఝాన్సీరాణి, వీకే ఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ స్వర్ణకుమారి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షుడు మడుపల్లి బాలకృష్ణ మూర్తి, కార్యదర్శి కర్రా వరప్రసాద్, సంయుక్త కార్యదర్శి వీసం ప్రసాదరావు, సభ్యులు వి.వి.కృష్ణ మోహన్, వడ్లమూడి వెంకటేశ్వరరావు, గన్నె వెంకట్రావు, మున్వర్ అహ్మద్ పాల్గొన్నారు.

## నిత్య సువార్త సభలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా




పెదపారుపూడి మార్చి 8 మేజర్ న్యూస్ : పెదపారుపూడి మండలం గురువిందగుంట గ్రామంలో జరిగిన నిత్యరాజ్య సత్య సువార్త సభలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యరాజ్యంలో దేవుడైన యేసుప్రభు సత్యవాక్కులతో అలరారే విధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత 3 రోజులుగా జరుగుతున్న ఈ సభలలో చివరి రోజున తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రస్తుతం సభలు జరుగుతున్న ఈ ప్రాంగణంలో త్వరలో సామాజిక భవనాన్ని ఏర్పాటు చేసి ప్రార్థనలు, ఇతర సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు ఉపయోగించుకోవాలని సూచించారు. సమావేశాలు నిర్వహణ క్రీస్తు సంఘం పాస్టర్ ఇంటేటి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సువార్త సభల ముగింపు కార్యక్రమంలో మండల తహసిల్దార్ వై రంగారావు, స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి, పలువురు దైవ సేవకులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరుపేదలు, వితంతువులైన మహిళలకు నిత్యావసర సరుకులు, చీరలు, పలువురికి నగదును ఎమ్మెల్యే కుమార్ రాజా చేతుల మీదుగా పంపిణీ చేశారు.

### నిస్వార్థ సామాజిక సేవే పరమావధిగా

## ముందుకు సాగుతున్న కానూరి శేషు మాధవి



గన్నవరం, మార్చి 8, మేజర్ న్యూస్ : సామాజిక సేవలో మహిళలకు ఆదర్శం కానూరి శేషు మాధవి అని గన్నవరం సబ్ కోర్టు జడ్జిలు శిరీష, మాధురీలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గన్నవరం బార్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో శేషు మాధవిని ఘనంగా సత్కరించారు. గత పది సంవత్సరాలుగా అనాధ వృద్ధులను, బాలలను చేరదీసి వారికి అండగా నిలబడి వారి అభివృద్ధికి విశేష కృషి సలిపిన శేషు మాధవి కొంతమంది మహిళలకు ఆదర్శమని కొనియాడారు. నిస్వార్థ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, 10 సంవత్సరాల క్రిందట ఉంగుటూరు మండలం వెల్దిపాడు గ్రామంలో బి కే ఆర్ వృద్ధాశ్రమాన్ని వృద్ధుల కోసం, గన్నవరంలో అమ్మ చిల్డ్రన్ హోమ్ ను అనాధ బాలబాలికల కోసం స్థాపించి అప్పటి నుండి ఇప్పటివరకు నిరంతరాయంగా ఆ సంస్థల ద్వారా అనేకమంది అనాధ వృద్ధులకు, బాల, బాలికలకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఆమె చేసిన సేవలు ఎంతోమంది వనితలకు స్ఫూర్తిదాయకమైనవని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శేషు మాధవి సేవలను తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని బార్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా సేవ భావాలతో సమాజంలో ఉన్న సమస్యల పట్ల అవగాహన పెంచుకుని వాటి పరిష్కార దిశగా ప్రయాణించాలని అందుకు శేషు మాధవి ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం చల్లపల్లికి చెందిన స్వచ్ఛంధ సంస్థలు, ప్రముకులు ఘనంగా జరిపారు. చల్లపల్లి లయన్సక్లబ్ ఆధ్వర్యంలో అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీను ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి ప్రసాద్, కోశాధికారి ముమ్మనేని నాని, పెద్దలు నర్రా సాయిబాబు, ఏఎల్ ఆర్ కె.ప్రసాద్, వరదా హరిగోపాల్, కొల్లిపర మధు, వేమూరి మురళీ కృష్ణ, ఏపి.చంద్రశేఖరరావు, ఉప్పల సాంబశివరావు, కంఠంనేని సుధాక రరావులు పాల్గొన్నారు. గోదావరి కృష్ణా బ్యాంకు చల్లపల్లి బ్రాంచ్ మేనేజర్ బి.కిషోర్ ఆధ్వర్యంలో బ్యాంకు బృందం డీఎస్పీని ఘనంగా సత్కరించారు. చల్లపల్లి కస్తూరిభా ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ వరదా హరిగోపాల్ ఆధ్వర్యం లో మహిళా దినోత్సవం జరిగింది. ఆసుపత్రి డాక్టర్ సిహెచ్. సుమాచౌదరి, హెడ్నర్స్ మంగతాయారు, నర్స్ ఎల్లమ్మ, ఫార్మసిస్ట్ కళ్యాణి, ఎల్డీసీ శాంతకుమారి, ఓటీ అసిస్టెంట్ శాంతి, జీడీఏ హుస్సేన్బీ, కార్మికురాలు జయలను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఉమామహేష్, డాక్టర్ సుమ, డాక్టర్ రామకృష్ణ తదితరులున్నారు.

## ఉపాధ్యాయినులకు సత్కారం



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు శ్రీసాయి విద్యా నికేతన్‌ల అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయినులు సరోజిని, పింకీ, రహీమున్నీసా, కమల, వెంకటేశ్వరమ్మలను దుశ్శాలువాలతో పాఠశాల కరస్పాండెంట్ సింగంశెట్టి ఆదినారాయణ సత్కరించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ ఎంతోమంది భావి పౌరుల జీవితాలను తీర్చిదిద్దుతున్న మహిళా ఉపాధ్యాయులను మన్ననచేస్తూ సత్కరించామని పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## గుడ్లవల్లేరులో ప్రారంభమైన పి4 సర్వే



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలో పి4 సర్వేను శనివారం ఉదయం 6 గంటలనుండే సమర్థవంతంగా నిర్వహించడం ప్రారంభించారు. అంగలూరు, గుడ్లవల్లేరు గ్రామాల్లో జరుగుతున్న సర్వేను ఎంపిడిఓ టి. విజయసారధి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. కార్యదర్శులు ఎలీషారావు, ఎజెఎల్ నరసింహారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశానికి గర్వకాణమైన ఎయిరోస్పేస్ కంపెనీలో 23 మంది ప్రాంగణ ఎంపిక



### "రౌసెల్ టెక్సిస్ లిమిటెడ్" లో రూ.3 లక్షల వేతనంతో ఎంపికైన గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యార్థులు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ వేదికగా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) నుంచి 12 మంది, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) నుంచి 11 మంది విద్యార్థులు రూ.3 లక్షల వార్షిక వేతనంతో రౌసెల్ టెక్సిస్ లిమిటెడ్, బెంగుళూరుకు ఎంపికయ్యారు.,మ ఈ ఎంపిక ప్రక్రియ ఎఎఎన్ఎమ్ అండ్ వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్ కళాశాల, గుడ్లవల్లేరు లో 6, 7, 8 మార్చి 2025 తేదీల్లో జరగగా, ఇందులో ఆన్లైన్ రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ,, హెచ్ఆర్ ఇంటర్వ్యూ దశలను విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సంస్థ ఆంధ్ర ప్రదేశ్ లో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించిన ఏకైక పాలిటెక్నిక్ కళాశాల గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కావడం గర్వకారణమని, అదేవిధంగా గత అకడమిక్ ఇయర్ 2023–24లో ఇదే కంపెనీలో 18 మంది విద్యార్థులు ఎంపిక కాగా, ఈ ఏడాది ఈ సంఖ్య 23కి పెరగడం విశేషమని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ తెలియజేసారు. రౌసెల్ టెక్సిస్ లిమిటెడ్ సంస్థ ప్రపంచంలోనే అత్యుత్తమ ఎయిరోస్పేస్ & డిఫెన్స్ కంపెనీలకు సరఫరాదారుగా, అనేక దిగ్గజ సంస్థలకు సేవలందిస్తున్న భారతదేశంలోనే అత్యుత్తమ ఎయిరోస్పేస్ & డిఫెన్స్ తయారీదారులలో ఒకటని, బోయింగ్ సంస్థ నుండి గ్లోబల్ సప్లయర్ అవార్డ్స్ అందుకున్న సంస్థగా, అమెరికా & యూరోప్ మార్కెట్లో తమ సేవలను విస్తరించుకుంటూ ఉందని, భారతదేశానికి గర్వ కారణమైన ఎయిరోస్పేస్ కంపెనీలో కేవలం 18 ఏళ్ల వయస్సులోనే మా కళాశాల విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందడం విశేషమని, విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకం, కళాశాల ప్లేస్మెంట్ సెల్ సమర్థత ఈ విజయానికి కారణమని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కంపెనీలో విద్యార్థులు ఉద్యోగం పొందడం మా కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. కొలువులు సాధించిన విద్యార్థులను, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్స్ ఆఫీసర్, ఎలక్ట్రికల్ విభాగాధిపతి ఎమ్.వినయ్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి జి.వి.వి. సత్యనారాయణ, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించిన అధ్యాపకులను యాజమాన్య సభ్యులు చైర్మన్ డా.వల్లూరుపల్లి నాగేశ్వర రావు, సెక్రటరీ & కరెస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణ రావు, కో – సెక్రటరీ & కరెస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ,, ప్రిన్సిపాల్ ఎన్. రాజశేఖర్ అభినందించారు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్థానిక ఎఎఎన్ఎమ్, వివిఆర్ఎస్ఆర్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు, గుడ్లవల్లేరు లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ ఉమెన్స్ ఫెడరేషన్ అధ్యక్షురాలు అక్కినేని వనజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిపిన కుకింగ్ విత్అౌట్ ఫైర్, టెన్నికాయిట్, కారొమ్స్, మ్యూజికల్ చైర్స్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న అరవై మంది పైగా విద్యార్థుల తల్లులను అభినందించి, పోటీలలో విజేతలకు బహుమతులను ముఖ్య అతిథి అక్కినేని వనజ చేతుల మీదుగా అందచేశారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆశాజ్యోతి ఫౌండేషన్ డైరెక్టర్ మాధవీలత, సింగలూరు పర్యావరణ హిత ఉత్పత్తుల సంస్థ డైరెక్టర్ బండారు సరస్వతీ శ్యామ్ లు వ్యవహరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ లీనా సాతులూరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులు శ్రీలత, శ్రీలక్ష్మి, మాధవి, నాగ శ్యామల, జరీనాలు కార్యక్రమం ను ఉల్లాస భరితంగా నిర్వహించారు.

## సేవాతత్పరతకు నిలువెత్తు నిదర్శనం లయన్ శశికళ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్‌ల ప్రధమ మహిళా ప్రెసిడెంట్ అయిన లయన్ నిమ్మగడ్డ శశికళ ను లయన్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. సేవాతత్పరతకు నిలువెత్తు నిదర్శనంగా, లయన్స్ బాధ్యతలను చారిత్రాత్మకంగా నిర్వహిస్తున్న లయన్స్ అధ్యక్షురాలు శశికళ ను సన్మానించడం సముచితం, ప్రశంసనీయమని పలువురు లయన్స్ పెద్దలు, ఎఎఎన్ఎమ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాసమూర్తి లు అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్ ప్రముఖులు వల్లభనేని వెంకట సుబ్బారావు, చాపరాల బాలాజీ, జంగం మోహనరావు, పోలవరపు వెంకట్రావు, ఎస్. పరంధామయ్య, కళ్యాణపు నవాబు చాపరాల రాజా, కోలా రాధాకృష్ణ, పెంటపాటి చిట్టిబాబు తదితర లయన్ సభ్యులు, లయన్ లేడీ కొసరాజు విజయ, లేడీలయన్స్ పాల్గొన్నారు.

## అన్నిరంగాల్లో మహిళల సేవలు ప్రశంసనీయం



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించి, మహిళలు అన్ని రంగాల్లో అందిస్తున్న ఉత్తమ సేవలను ఎంపిడిఓ టి.విజయ సారధి ప్రశంసించారు. ఈ సందర్భంగా పంచాయతీ, సచివాలయ, మండల పరిషత్, మహిళా ఉద్యోగినులు, పంచాయతీ పారిశుధ్య కార్మికులను దుశ్శాలువాలు, పుష్ప గుచ్ఛాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ ఇమ్రాన్, పంచాయతీ రాజ్ ఏఇ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు పంచాయతీని సందర్శించిన కేరళ బృందం



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ అందిస్తున్న సేవలను గుర్తించి పంచాయతీరాజ్ కమిషనర్ జిల్లాలో రెండు గ్రామ పంచాయతీలు నాగాయలంక, గుడ్లవల్లేరులను గుర్తించారు. ఐఎస్ఓ సర్టిఫికెట్ నిమిత్తం చేయవలసిన మార్పులు, చేర్పుల కొరకు శుక్రవారం కేరళ రాష్ట్ర సంస్థ అయిన కిలా సంస్థ ప్రతినిధులు గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ సందర్శించారు. ఆవిధంగా చేపట్టవలసి మార్పులు చేర్పులు తెలియ చెప్పినట్లు గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ టి.విజయ సారధి, కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు తెలిపారు. కేరళ బృంద ప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పురుషుని విజయం వెనుక స్త్రీ మూర్తి హస్తం తప్పక ఉంటుంది



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక ఈడేపల్లిలోని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ సతీమణి పృధ్వి కళ్యాణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలను గౌరవించేరోజు అని అన్నారు.ఒక మగవాడి విజయం వెనుక ఒక తల్లి, చెల్లి, అక్క, కూతురు ఇలా ఎవరో ఒక స్త్రీమూర్తి ఉండే ఉంటారున్నారు. వారి త్యాగాలను గుర్తిస్తూ వారి శక్తిని రెండింతలు చేసేలా ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ సూపరిండెంట్ ఆశాలత, యుటిఎఫ్ సభ్యులు ఉన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి నారీ శక్తి కీలకం



**పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర చాలా ముఖ్యం**

**ఇంటింటా మహిళామణులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**

**మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మార్చి 08, మేజర్ న్యూస్ :** జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి దిశగా నడిపించే టీం ఎన్‌టీఆర్‌లో నారీశక్తి కీలకమని.. పేదరిక నిర్మూలనలోనూ మహిళల పాత్ర చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు సుమారు రెండువేల మందితో పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 3కే రన్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, డీసీపీలు గౌతమిషాలి, కేజీవీ సరిత, తిరుమలేశ్వరరెడ్డి, ఏబీటీఎస్ ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు, వివిధ శాఖల అధికారులు, కళాశాలల విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థుల డప్పు కళా ప్రదర్శన, చిన్నారుల స్కేటింగ్, మహిళా పోలీస్ (డ్రోన్ పైలెట్స్) డ్రోన్ షోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన పోలీస్ కమిషనర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల సాకారానికి మహిళల పాత్ర చాలా ముఖ్యమన్నారు. పబ్లిక్, ప్రైవేటు, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) ద్వారా పేదరిక నిర్మూలనకూ మహిళల భాగస్వామ్యం కీలకమన్నారు. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలనేది గౌరవ ముఖ్యమంత్రి నినాదమని.. ఆ పారిశ్రామికవేత్త మహిళే కావాలని పేర్కొన్నారు. పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మహిళా శక్తి ఎంత గొప్పగా ముందుకు వెళుతుందనే దానికి గత వారం రోజులుగా జరుగుతున్న కార్యక్రమాలు నిదర్శనమని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో వారం రోజులుగా పండగలా మహిళా దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఔన్నత్యాన్ని గుర్తించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారిని ప్రగతి పథంలో నడిపిస్తూ గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పోలీస్ శాఖ మహిళల భద్రతకు నిరంతరం కృషి చేస్తోందని.. గౌరవ ముఖ్యమంత్రి శక్తి అనే ఒక



మొబైల్ అప్లికేషన్‌ను కూడా ఆవిష్కరించడం జరుగుతోందన్నారు. డీసీపీ గౌతమి షాలి మాట్లాడుతూ ప్రస్తుతం చదువు, ఉద్యోగం.. ఇలా ఎందులోనైనా అందరూ సమానమేనని, ప్రతిఒక్కరూ ఎదుటివారితో గౌరవంగా మెలగాల్సిన అవసరముందన్నారు. మహిళలు విద్యతో పాటు పెయింటింగ్, రీడింగ్ వంటి మంచి అలవాట్లకు కూడా చేరువకావాలన్నారు. డీసీపీ కేజీవీ సరిత మాట్లాడుతూ... 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి నినాదంగా లింగ సమానత్వం కోసం వేగవంతమైన కార్యాచరణ ఉందని.. ఇందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ నిదర్శనమని పేర్కొన్నారు. భద్రమైన వాతావరణం లక్ష్యంగా పోలీస్ కమిషనరేట్ భిన్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్టేడియం నుంచి కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. అధికారులతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడ నుండి బెంజ్ సర్కిల్ వరకు ర్యాలీగా నడుచుకుంటూ వెళ్లి బెంజ్ సర్కిల్ వద్ద మహిళా పోలీసుల డ్రోన్ షోను తిలకించడం జరిగింది. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు పై సమస్యలు పరిష్కరించాలి

**గన్నవరం, మార్చి 8, మేజర్ న్యూస్ :** ముస్తాబాద్ పంచాయితీ పరిధిలో ఉన్న హై స్కూల్ ఎదుట వున్న కొండగట్టుపై కనీస సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పాలకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు ధ్వజమెత్తారు. శనివారం సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కొండగట్టు పై ఉన్న అన్ని బజార్లు తిరిగి ప్రజలను కలుసుకొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీధిలైట్లు లేకపోవడంతో చీకట్లో ఉంటున్నామని మహిళలు వాపోయారు. ఓట్లు వేయించుకుంటున్నారు గానీ రోడ్లు వేయడం లేదని, ఇళ్ల పట్టాలు ఇవ్వ డం లేదని ప్రతి ఒక్కరూ నాయకుల వద్ద చెప్పుకొని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు బిల్లుల మోతతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. విద్యుత్ స్తంభాలు వేయడం లేదని చెప్పారు. ఈ సమస్యలన్నీ నమోదు చేసుకున్న నాయకులు అధికారుల దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. కూడలి సెంటర్లో జరిగిన సభలో నరసింహారావు మాట్లాడుతూ.. కొన్నిళ్లుగా పేదలు కొండగట్టు పై ఇల్లు నిర్మాణం చేసుకొని ఉంటున్న వారికి పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. అనేకసార్లు ఆందోళనలు చేసి వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న పరిస్థితి లేదని మండిపడ్డారు. నిత్యం ప్రజలు ప్రధానమైన తాగునీరు, రోడ్లు, రోడ్లు వంటి సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను నేరుగా కలుసుకొని వారి నుంచి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం



పై పోరాటం చేయడానికి సిపిఎం ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు పోరాటం చేస్తేనే పాలకులు దిగివచ్చి సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదలు అడిగేది గొంతెమ్మ కోరికలు కాదని, పంచాయతీ పాలకవర్గం ఇప్పటికైనా తీరు మార్చుకొని కొన్ని ప్రాథమిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, కళ్ళం రాంబాబు, కైలే ఏసుదాసు, సరస్వతి, ఆంతోని, సౌరి, సూరగాని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో జాతీయ మెగా లోక్ అదాలత్



**నందిగామ, మార్చి 7, మేజర్ న్యూస్:** బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయమూర్తి సత్య లక్ష్మీ ప్రసన్న, నందిగామ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్ పాల్గొని రాజీ మార్గమే రాజమార్గమని కక్షిదారులు డబ్బును సమయాన్ని, ఆదా చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని, చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన నందిగామ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్‌ల ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం కేక్ కటింగ్ చేసి, మహిళా న్యాయమూర్తిని, మహిళా న్యాయవాదులను, మహిళా కోర్టు సిబ్బంది వారిని ఘనంగా సన్మానించి, మహిళా దినోత్సవం కేకు ను కటింగ్ నిర్వహించారు.. దరిమిలా న్యాయమూర్తి సత్యలక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను సమానంగా పంచుకోవాలని, ఆర్టికల్ 14, 15, 16 ప్రకారం స్వేచ్ఛ సమానత్వం ఉండాలని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని, ప్రతి ఒక్కరు సత్యం ధర్మం న్యాయం ప్రకారం నడుచుకోవాలని కొనియాడారు. దరిమిలా మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ఎడిజే జిల్లా జడ్జి పి శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ రంగారావు, ఏజీపీ అర్జున మట్ట ప్రసాద్, మన్నెం నారాయణరావు, చావలి సాంబశివరావు, గింజుపల్లి రమేష్, షేక్ దాదా హుస్సేన్,కార్యదర్శి శఅద్దంకి మణిబాబు, సంయుక్త కార్యదర్శి ఎక్కి రాల హనుమంతరావు, రవికుమార్, విజయ్, రామారావు తదితర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది వారు పాల్గొన్నారు



## ఎకో బ్లూ యాజమాన్యంకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**నందిగామ, మేజర్ న్యూస్:** మండలంలోని అడవి రావులపాడు రోడ్డుల కంద్రిక వద్ద శనివారం నాడు 30,000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఎకో బ్లూ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ ట్యాంకర్ ప్రారంభోత్సవం శనివారం నాడు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, ఎకో బ్లూ యాజమాన్యం, కూటమి నేతలతో కలిసి కి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అనంతరం యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వైయస్ బాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని బాలుడి మృతి



**నందిగామ, మేజర్ న్యూస్:** మండలం లోని లింగాలపాడు తక్కెలపాడు గ్రామాల వద్ద రోడ్డు ప్రమాదం శనివారం జరిగింది.సుబాబుల్ లోడుతో వెళుతున్న ట్రాక్టర్ 10 సంవత్సరాల బాలుడిని ఢీకొన్న ఘటనలో హరిజనవాడకు చెందిన నకిరికంటి జోగేంద్ర(10) మృతి చెందాడు.ప్రభుత్వ పాఠశాలలో 3 తరగతి చదువుతున్నట్లుగా సమాచారం ఈరోజు సెలవు రోజు కావడంతో రోడ్డుపై ఆడుకుంటానికి వెళ్తుండగా అటుగా వస్తున్న సుబాబు లోడు ట్రాక్టర్ ఢీకొట్టడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు.ఘటనా స్థలం వద్దకు చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిరు గ్రామంలో విషాదఛాయలు,శోకసంద్రంలో కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అత్యున్నత శిఖరాలను స్త్రీలు అధిరోహించాలి






## శ్రీ చైతన్యలో ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి

**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య కృష్ణలంక శాఖలో 108వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి, స్త్రీ ఔన్నత్యాన్ని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతా.. స్త్రీలను, గౌరవించడం మన సంప్రదాయం. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో... అక్కడ దేవతలు నివసిస్తారన్నారు. భూమితో పాటు సమస్త ప్రకృతిని మాతృస్వరూపంగా భావించి ఆరాధిస్తుందని, సృష్టి ఆదిగా మహిళలకు విశేషమైన గౌరవ ప్రదమైన స్థానాన్ని కల్పించింది భారతీయ సమాజం, స్త్రీ అన్ని రంగాలలో రాణించి గడించి, అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని, దేశ, ధర్మరక్షణలో అగ్రస్థానాన్ని ఆక్రమించారు. స్త్రీలు ఇంటికే పరిమితం కాకుండా ఎందరో వీరవనితలు తమ శక్తి సామర్థ్యాలను చాటుతూ రాజకీయ, పరిపాలన, వ్యాపార రంగాల్లో ఎందరో మహిళలు స్వశక్తిపై ఎదిగి తమకంటూ ఒక గుర్తింపు సంపాదించుకున్నారని ఉద్ఘాటించారు.

స్త్రీ లేకపోతే జననం, గమనం, సృష్టిలో జీవం, సృష్టిని కంటిపాపలా కాపాడే స్త్రీమూర్తి... కార్యేషు దాసి, కరణేశు మంత్రి భోజ్యేశు మాత... సమస్తం ముందుకు నడిపిస్తుంది. ఇంటిని, సమాజాన్ని ఆర్థికంగా, సాంస్కృతికంగా బలపరచడంలో మహిళ పాత్ర అత్యంత కీలకమైనది. మహిళల మేధోపరమైన భాగస్వామ్యం లేనిదే ఏ జాతి ముందడుగు వేయలేదు అని స్త్రీమూర్తుల గొప్పతనాన్ని వివరించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాతృమూర్తులకు ముఖ్యజికల్ చైర్స్ రింగ్స్, త్రోబాల్స్, ర్యాప్డ్ వాక్, కవితల పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం.యం మురళి కృష్ణ, ఆర్.ఐ.జె.రాజేష్ బాబు, ఇన్ చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా పటమట నారాయణ స్కూల్‌లో ఈ కిడ్జ్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈ కిడ్జ్ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ఇది విద్యార్థి యొక్క అకాడమిక్ ఎలా ఉన్నాయో తల్లిదండ్రులకు కళ్లకు కట్టినట్టు చూపించే నటువంటి అద్భుతమైన వేదిక ఇందులో సంవత్సరం మొత్తం నేర్పించిన టువంటి అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీఏ, ప్రాసలు, కథలు, తెలుగు అన్ని కార్నర్స్‌గా డివైడ్ చేసి స్టూడెంట్స్‌ని తల్లిదండ్రులు ప్రశ్నలు చేస్తూ తన అకాడమిక్ పర్ఫామెన్స తెలియజేసుటువంటి ఒక మంచి ప్రోగ్రాం దీనితో పాటు అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా వచ్చిన లేడీ పేరెట్స్ ని గౌరవిస్తూ వారికి కూడా కొన్ని ప్రోగ్రామ్స్ పెట్టడం జరిగింది. అలాగే పేరెంట్స్ అందరూ కూడా ఈ స్టూడెంట్ ఎల్ఈడీ కన్ఫరెన్స్ చాలా మంచి ప్రోగ్రామ్ అని పాజిటివ్ రెస్పాన్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం మురళీ కిషోర్, క్లస్టర్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజు, కో ఆర్డినేటర్ చందన, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### జనసేన నేత అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో..

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**విజయవాడ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సుమారు 500 మంది మహిళలను పసుపు కుంకుమతో పాటు చీరలు పంపిణీ చేసి ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీలో వీర మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా పనిచేస్తానని ఈ సందర్భంగా అమ్మిశెట్టి వాసు పేర్కొన్నారు. గాయత్రీ నగర్‌లోని ఒక ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. తొలుత ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం వివిధ రంగాలలో నిష్ణాతులైన డాక్టర్ హారిక రెగాని, హై కోర్టు న్యాయవాది కల్పన పారిశుద్ధ్య మహిళా కార్మికులను, వీర మహిళలను ఘనంగా సత్కరించారు. మహిళ మూర్తులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు... రాజకీయ పార్టీలో మహిళా కార్యకర్తలు మాత్రమే ఉంటారని జనసేన పార్టీలో మాత్రం వీర మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. జనసేన పార్టీలో వీర మహిళా విభాగం దిద్దిన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మహిళలోకం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలిపారు. రాజకీయాల్లో కూడా 33% మహిళలకు అవకాశం కల్పించారని తెలియజేశారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ కార్యక్రమం ఏర్పాటు చేసిన అమ్మిశెట్టి వాసుని ఈ సందర్భంగా ఉదయభాను ప్రత్యేకంగా కొనియాడారు. అనంతరం అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీలో వీర మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని తెలిపారు. మహిళా సంక్షేమానికి మహిళా భద్రతకు ఆయన పెద్దపీట వేస్తున్నారని తెలియజేశారు. మహిళలకు పవన్ కళ్యాణ్ అన్నివేళలా అండగా ఉంటారని, పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు తమ వంతు కృషి చేస్తూ పార్టీకి విధేయులుగా ఉంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలో భారీ స్థాయిలో జనసేన పార్టీ తరపున భారీ మహిళా దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించడం తనకెంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, జనసేన పార్టీ మహిళా కార్పొరేటర్లు ఉమ్మడిశెట్టి రాధిక, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివపార్వతి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతిరెడ్డి అనిత, కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి, అంబటి రాజ్యలక్ష్మి పలువురు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ జిల్లా ఓపెన్ చదరంగం పోటీలు

**విజయవాడ మేజర్ న్యూస్ :** యస్ – జె ఆధ్వర్యంలో మ్యాజిక్ యూత్ నిర్వహించే ఎన్టీఆర్ జిల్లా ఓపెన్ చదరంగం పోటీలు మార్చి 16న తేది ఆదివారం యస్ – జె సెంటర్ ఫర్ ఎక్సలెన్స్, కళాదర్శిని ప్రక్కన, ఆంధ్ర లయోలా క్యాంపస్లో జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారిక బ్రోచర్ను శనివారం ఆవిష్కరించారు. ది విజయవాడ చెస్ అసోసియేషన్, ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో జరగబోతున్న ఈ టోర్నమెంట్కు వయోపరిమితి ఏమి లేదు, ఇందులో ఉత్తేజకరమైన నగదు బహుమతులు, ట్రోఫీలు ఉన్నాయి. యస్ – జె వ్యవస్థాపకుడు, డైరెక్టర్ ఫాదర్ బి.బాల కుమార్ యస్ జె, చదరంగం పోటీలు స్ఫూర్తిని, మేధో వృద్ధిని పెంపొందించడంలో ఇటువంటి ఈవెంట్ల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ఈ టోర్నమెంట్ను మ్యాజిక్ యూత్ ప్రతినిధి హర్షిత పర్యవేక్షిస్తున్నారు. ఈ పోటీలకు చీఫ్ ఆర్బిటర్ గా జిల్లా కార్యదర్శి మందుల రాజీవ్ నిర్వహిస్తారు. ఔత్సాహికులు మరిన్ని వివరాల కోసం apchess.orgలో నమోదు చేసుకోవచ్చు లేదా 091 90303 08811 నంబర్ను సంప్రదించవచ్చని కోరారు.

### మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ

## ఆదర్శంగా నిలుస్తున్నారు

### నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : నేటి ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం వద్ద శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట్రామ్ మహిళా ప్రజాప్రతినిధులను, మహిళా నాయకులను ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రి డైరెక్టర్ వీర మహిళ బచ్చు కృష్ణకుమారి పుట్టినరోజు కావడంతో ఇదే వేదికపై కృష్ణకుమారిచే కేక్ కట్ చేయించి నియోజకవర్గ యువనాయకులు వెంకట్రామ్, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహి ళలు ఆర్థికంగా శక్తివంతులు కావాలన్నారు. ఈ సందర్భంగా చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, అవనిగడ్డ, మోపిదేవి మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి లతో పాటు పలువురు టీడీపీ మహిళా నాయకురాళ్ళను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999